



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
డిసెంబరు 7, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-





దేవరకొండను

# అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

- 10 సంవత్సరాలు పడావు పెట్టిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతాం.. కెసిఆర్ పార్టీని బొంద పెట్టడానికి కేటీఆర్ చాలు
- ఎస్ ఎల్ బి సి టన్నెల్ లో 10 కిలోమీటర్లు తోవలేని అసమర్ధత పాలన బిఆర్ఎస్
- బిజెపి పాలిత రాష్ట్రాలలో సన్న బియ్యం ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలి
- ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సభలో సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ అంటేనే గిరిజనుల పార్టీ
- నర్సింగ్ కాలేజీ ప్రతిపాదనలు సిద్ధం చేయండి.. జూనియర్ కాలేజ్ అభివృద్ధికి అవసరమైన విధులను కేటాయిస్తాం
- గిరిజన ప్రాంతంలో మరో 25వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

దేవరకొండ డిసెంబర్ 06 వార్త మిర్రర్ : రాబోయే రోజుల్లో తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టి ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే మోడల్‌ను ప్రకటించబోతున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. 'ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు' కార్యక్రమాల్లో భాగంగా శనివారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా దేవరకొండ మున్సిపాలిటీలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ పర్యటన సందర్భంగా దేవరకొండలో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన పనులు 13 కోట్ల రూపాయలతో దేవరకొండ మున్సిపాలిటీలో సీసీ రోడ్ల నిర్మాణం. 2.5 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు. 50 కోట్ల రూపాయలతో చేపట్టనున్న సీసీ డ్రైన్లు. 2 కోట్ల రూపాయలతో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ట్రాక్ – అభివృద్ధి పనులు. 2 కోట్ల రూపాయలతో బీఎన్ఆర్ పార్క్ అభివృద్ధి పనులు. 11.33 కోట్ల రూపాయల మేరకు బ్యాంకు లింకేజీ చెక్కులను మహిళలా సంఘాలకు అందజేత. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి సంక్షేమం, అభి వృద్ధి రెండు కళ్ళు అని గత ప్రభుత్వం కనీసం రేషన్ కార్డులో పేరు కూడా చేర్చలేదు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ ల ఉచిత విద్యుత్ ఉపయోగపడింది. దేశంలో తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే పేదలకు సన్న బియ్యం ఇస్తున్నాం. బీజేపీ పాలిత రాష్ట్రాలలో సన్న బియ్యం ఎం దుకు ఇవ్వడంలేదో చెప్పాలి అని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన దగ్గర మే ము ఓట్లు అడుగుతాం. డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చిన చోట కేసీఆర్ ఓ ట్లు అడగాలి, ప్రజలే తీర్పు ఇచ్చారని అని వారన్నారు. పేదలకు ఇళ్లు ఇవ్వని కేసీఆర్ రూ. 2వేల కోట్లతో గడీ మాత్రం కట్టుకు న్నాడు. ఆ పదేళ్లలో కాంగ్రెస్ అధి కారంలో ఉండి ఉంటే 22 లక్షల ఇళ్లు ఇచ్చేవాళ్ళం. ఎస్టీ లకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే కాంగ్రెస్ గిరిజనుల పార్టీ అని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ ఇంట్లో మాత్రమే కరెంట్ లేదు, ఫీజు, స్టార్టర్ కట్



చేసారు ప్రజలు. ఇద్దరు సర్పంచ్ లు, నలుగురు వార్డు మెంబర్ లతో కూర్చున్నాడు అని మీకు మంచి రోజులు కాదు, కొడుకు, అల్లుడు, బిడ్డలు మంచే రోజులు వస్తాయి అని నీ కొడుకు చాలు కెసిఆర్ నీ పార్టీని బొందపెట్టడానికి అంటూ ఆయన ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అందరికీ న్యాయం జరిగింది అని ఎస్ ఎల్ బి సి టన్నెల్ లో 10 కిలోమీటర్ లు తవ్వ లేని అసమర్థ పాలన బిఆర్ఎస్ ది అని ఎస్ ఎల్ వి సి టన్నెల్ కూలిన ప్రమాదంలో 8 మంది చనిపోతే బిఆర్ఎస్ నేతలు పైశా చిక ఆనందం పొందారని వారన్నారు. ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తామని అదేవిధంగా పెండింగ్

(మిగతా 2వ పేజీలో)

## రేపు మధ్యాహ్నం గవర్నర్ ఆధ్వర్యంలో

# గ్లోబల్ సమ్మిట్ ప్రారంభం

- తొలిరోజు అంతర్జాతీయ ఆర్థికవేత్తలు సహా ప్రముఖుల ప్రసంగాలు
- వివిధ శాఖల ఆధ్వర్యంలో చర్చాగోష్టులు..
- 9న సాయంత్రం 6 గంటలకు ముగింపు వేడుకలు
- విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్: తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్– 2025కు 6 ఖండాల్లోని 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అమెరికా నుంచే 46 మంది ప్రతినిధులు వస్తున్నారన్నారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మొహమ్మద్ అజహరుద్దీన్‌తో కలిసి శనివారం ప్రజాభవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన సమ్మిట్ కార్యక్రమాల వివ రాలను వెల్లడించారు. ఈ నెల 8న మధ్యాహ్నం 1:30 గంటలకు భారత్ ఫ్యూచర్ సిటీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గ్లోబల్ సమ్మిట్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. సమ్మిట్‌లో అంతర్జాతీయ ఆర్థికవేత్తలు ప్రసంగిస్తారని.. తొలిరోజు నోబెల్ పురస్కార గ్రహీతలు అభిజిత్ బెనర్జీ, కైలాశ్ సత్యార్థి, డైరెక్టర్ ఆఫ్ ట్రంప్%–%మీడియా అండ్ టెక్నాలజీస్ గ్రూప్ నుంచి ఎరిక్ స్వేడర్, మంత్రి శ్రీధర్‌బాబు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, బయోకాన్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రసంగాలతోపాటు డిప్యూటీ సీఎంగా తాను ప్రసంగిస్తానని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి మధ్యాహ్నం 2:30 గంటలకు కీలకోపన్యా సం చేస్తారని (మిగతా 2వ పేజీలో)



## డొనాల్డ్ ట్రంప్‌కు ఫిఫా శాంతి బహుమతి..

# తొలి పురస్కారం ఆయనకే!

ప్రపంచ శాంతికి కృషి చేశారంటూ ప్రశంసించిన ఫిఫా అధ్యక్షుడు

# బానిస మనస్తత్వం ఇక చెరిపేద్దాం: మోదీ

- 'హిందూ రేట్ ఆఫ్ గ్రోత్' కథనాలు భారత నాగరికతను తక్కువ చేసి చూపేందుకు చేసిన కుట్రలు
- సంక్షోభాల మధ్య భారత్ ముందుకు సాగుతున్న ధైర్యం ప్రపంచానికి ఆదర్శం
- స్వశక్తితో అభివృద్ధి సాధించిన కొత్త భారతం వైపు అడుగులు
- మతపరమైన ముద్రలతో ఆర్థిక వృద్ధిని కలుషితం చేసే కుహన మేధావులపై ప్రధాని అసంతృప్తి
- మెకాలే విధానాలకు 2035తో 200 ఏళ్లు అప్పటికి పూర్తిగా మానసిక విముక్తి లక్ష్యం
- 8.2% ఆర్థిక వృద్ధి సాధించిన భారత్ ప్రపంచానికి అసలైన గ్రోత్ డ్రైవర్
- గత దశాబ్దంలో జరిగిన మౌలిక మార్పులే దేశ పురోగతికి పునాది



న్యూఢిల్లీ, డిసెంబర్ 6: దేశం మనసులో దాచుకున్న 'బానిస మనస్తత్వం'ను రాబోయే పదేళ్లలో పూర్తిగా తొలగించాలని దేశ ప్రజలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రగతిని "హిందూ రేట్ ఆఫ్ గ్రోత్" అంటూ అపహాస్యం చేసిన వారు వాస్తవానికి భారతీయ నాగరికతను కించపరిచే కుట్ర జరిపారని ఆయన ఆరోపించారు. శనివారం ఢిల్లీలో జరిగిన హిందుస్తాన్ టైమ్స్

(మిగతా 2వ పేజీలో)



## నేషనల్ హెరాల్డ్ కేసు

# డీకే శివకుమార్‌కు ఈవోడబ్ల్యూ నోటీసులు

- ఆర్థిక నేరాల విభాగం పోలీసుల నుంచి పిలుపు
- కేసులోని ఆర్థిక లావాదేవీలపై వివరణ కోరిన అధికారులు
- విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ నోటీసులు




## దేవరకొండను

# అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం అని సీఎం తెలిపారు. దేవరకొండ అభివృద్ధికి సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ ను దేవరకొండకు పంపిస్తా.నర్సింగ్ కాలేజీ ప్రతిపా దనలు సిద్ధం చేయాలని జూనియర్ కాలేజీ అభివృద్ధికి కావలసిన నిధులు విడుదల చేస్తా అని 10 ఏళ్లు

**నష్టపోయా%శీ%, 10 ఏళ్లు కష్టపడ్డాం అంటూ**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారడమే కాకుండా రాష్ట్రాన్ని దేశం లోనే నెంబర్ 1 చేసితెలంగాణ మోడల్ ను దేశవ్యాప్తం చేస్తాం అని ఆయన అన్నారు. పేదవారిని ఆత్మగౌరవంతో జీవించేలా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం, ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో అదనంగా మరో 25 వేల ఇండ్లను మంజూరు చేశాం.గిరిజన, ఆదివాసీల కోసం అతిపెద్ద సేవాలాల్ విగ్రహాన్ని మద్దిమడుగులో ఏర్పాటు చేసి ఒక పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసుకుందాం. ఉత్తమ పార్లమెంటేరియన్ ఎస్.జైపాల్ రెడ్డి చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం 6 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తాం. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటాం. దేవరకొండకు నర్సింగ్ కాలేజీ మంజూరు చేస్తాం. పదేండ్ల పాటు పడావు పెట్టిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతాం అని సీఎం తెలిపారు.మంచి వాళ్ళను సర్పంచ్ గా ఎన్ను కోండి.మంత్రితో కలిసి ఉండేవాళ్ళు, ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి పని చేసే వాళ్లకు స ర్పంచ్ గా అవకాశం ఇవ్వండి. ఇంది రమ్మ చీరలను వాళ్ల ఇంటికే పంపి స్తా. ఆ చీరలు కట్టుకొని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిం చాలని పిలుపునిచ్చారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



జిల్లా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నల్లగొండ డిసిసి అధ్యక్షులు కైలాష్ నేత తో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేటీఆర్ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్‌లో కార్మిక సంఘాల పిలుపు

కార్మికులకు తీవ్రంగా నష్టం కలిగించే నిర్ణయమన్నారు. గతంలో రైతు చట్టాలపై జరిగిన ఉద్యమంలాగే లేబర్ కోడ్‌లను కూడా వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసా గాలన్నారు. కార్మిక శాఖ మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ కోడ్‌లు కార్మికులకు మహాభయంకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. అవసరమైతే ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని పిలుపిచ్చారు. ఈఎస్ఐ దవాఖానలలో పరిస్థితి దారుణంగా మారిందని, కా ర్మికులకు లభించాల్సిన నిధులు, లాభాలు కేటాయింపులో ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఖండించారు. తాను ఈ పోరాటానికి రూ.10 లక్షలు విరాళంగా ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ కొత్త లేబర్ కోడ్‌లు ఉద్యో గ భద్రతను పూర్తిగా దెబ్బతీస్తాయని చెప్పారు. ఆరోగ్య కార ణాలు చెప్పినా సెలవులు నిరాకరించే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. న్యాయపరంగా కూడా కోడ్‌లను అడ్డుకునే మార్గాలను అన్వేషించాలని సూచించారు. బీఆర్‌టీయూ అధ్యక్షుడు రాంబాబుయాదవ్ మాట్లాడుతూ ఈ కోడ్‌లు పూర్తిగా కార్మికులను దెబ్బతీయడానికి రూపొందించబడ్డాయని, కేంద్రం వెనక్కి తీసుకునేంత వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఇక ముందు అన్ని కార్మిక సంఘాలను కలుపుకుంటూ మరింత పెద్ద ఉద్యమాలకు సిద్ధమవుతున్నామన్నారు. మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కొత్త లేబర్ కోడ్‌ల వల్ల ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే కార్మికులకు భద్రత లేకుండా పోతుందని వ్యాఖ్యానించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడా పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు. పరిశ్రమలు పెద్ద కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ భవన్‌లో కాల్‌సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు.



# ఇండిగో సంక్షోభం.. ఐదో రోజూ ప్రయాణికులకు ఇబ్బందులే

క్షమాపణ చెప్పారు. త్వరలోనే పరిస్థితి సాధారణ దిశగా వెళ్తుందని తెలిపారు. అయితే ప్రయాణికుల అసౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని పౌర విమానయాన శాఖ ఇండిగోపై మరింత ఒత్తిడి తెచ్చింది. విమానాలను రద్దు చేసే పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, అన్ని స్లాబ్‌లలో టికెట్ లభ్యతపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ఎయిర్‌లైన్స్‌కు ఆదేశాలు జారీ చేసింది. ప్రయాణికులకు ఎటువంటి అనుకూలతా చర్యలు చూపకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఇతర ఎయిర్‌లైన్స్ అయితే ఈ పరిస్థితిని అవకాశంగా మార్చుకుని భారీగా చార్జీలు పెంచేశాయి. దీనిపై కేంద్రం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ దూరాన్ని బట్టి రూ.7,500 నుంచి రూ.18,000 వరకు ధరలను పరిమితం చేసింది. సంక్షోభం ముగిసేవరకు ఇవే రేట్లు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. అదనంగా యూడీఎఫ్, పీఎస్ఎఫ్, పన్నులు మాత్రం వేరు.టికెట్లు రద్దయిన ప్రయాణికులకు రీఫండ్‌ను ఆదివారం రాత్రి 8 గంటల్లోగా పూర్తిచేయాలని ఇండిగోకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. దీనిలో ఆలస్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది. ప్రయాణికులకు సహాయం చేసేందుకు ప్రత్యేక రీఫండ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించింది. ఇదిలా ఉంటే, విమానాల రద్దుకు నిర్వహణా వైఫల్యమే ప్రధాన కారణమని భావించిన డీజీసీఏ, ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసింది. 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది.ప్రస్తుతం పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు సహాయంగా రైల్వే శాఖ 84 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. దేశంలోని ప్రధాన నగరాల మధ్య 104 ట్రిప్పులుగా ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. అవసరాన్ని బట్టి ప్రత్యేక రైళ్ల సంఖ్యను పెంచే అవకాశముందని రైల్వే శాఖ తెలిపింది. ఇండిగో



మాత్రం పరిస్థితి క్రమంగా మెరుగుపడుతోందని, రద్దయిన విమానాల సంఖ్య తగ్గిందని పేర్కొంది. టికెట్ రీఫండ్‌పై ప్రయాణికులు ఆందోళన చెందాల్సి లేదని, పూర్తి రీఫండ్ తప్పకుండా అందిస్తామని హామీ ఇచ్చింది.

## బానిస మనస్తత్వం ఇక చెరిపేద్దాం: మోదీ

లీడర్‌షిప్ సదస్సులో ప్రధాని మాట్లాడుతూప్రపంచం సంక్షోభంలో ఉన్నా, భారత్ మాత్రం ధైర్యంగా ముందుకు సాగుతున్న దేశమని పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నా మన ఆర్థిక ప్రయాణం ఆగకపోవడం దేశ బలం అని అన్నారు. అభివృద్ధి చెందిన భారత్ వైపు సాగుతున్న ఈ ప్రయాణంలో ఆత్మవిశ్వాసం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఈ కాలంలో అన్ని రంగాల్లో వలసవాదపు ఆలోచనలను వదిలించుకుంటూ స్వశక్తితో ఎదగడం లక్ష్యమని వెల్లడించారు. “అభివృద్ధి చెందిన భారత్” సాధనకు అడ్డంకిగా నిలుస్తున్న బానిస మనస్తత్వం నుంచి పూర్తిగా బయటపడాల్సిన అవసరాన్ని ప్రధాని ప్రాముఖ్యంగా విపులీకరించారు. భారత్‌ను ప్రపంచం ‘గ్లోబల్ గ్రోత్ ఇంజిన్’గా గుర్తిస్తున్నా, కొందరు దాన్ని గర్వకారణంగా భావించకపోవడం కూడా బానిస మనస్తత్వం ఫలితమని వ్యాఖ్యానించారు. ఆర్థిక వృద్ధిని మతపరమైన కోణంలో చూడటం సరికాదని, గతంలో తక్కువ వృద్ధి సాధించిన కాలాన్ని మాత్రం విమర్శకులు గుర్తు చేసుకోరని మోదీ చెప్పారు. భారతీయ మానసిక నిర్మాణాన్ని మార్చిన మెకాలే విధానాలకు 2035 నాటికి 200 ఏళ్లు పూర్తవుతాయని, మిగిలిన పదేళ్లలో వలసమనస్తత్వం నుండి పూర్తిగా విముక్తి సాధించాల్సిన సమయం ఇదేనని పిలుపునిచ్చారు. దేశ ఆర్థిక పురోగతిని వివరించిన ఆయనుఈ సంవత్సర రెండో త్రైమాసికంలో 8.2% వృద్ధి ఎంత ముఖ్యమో వివరించారు. ప్రపంచ ఆర్థిక వృద్ధి 3% మాత్రమే ఉన్న వేళ, జీ7 దేశాలు 1.5% వద్ద ఉండగా భారత్ 8.2% వృద్ధి సాధించడం అసాధారణ విజయమని అన్నారు. ఈ సంఖ్యలు కేవలం ఆర్థిక గణాంకాలు కాకుండా, గత దశాబ్దంలో వచ్చిన మౌలిక మార్పులను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు.

## మూడో విడతలోనూ భారీగా నామినేషన్లు

89,603 నామినేషన్లను అభ్యర్థులు సమర్పించారు. ఈ గణాంకాలను బట్టి చూస్తే మూడోవిడతలో ఒక్కో సర్పంచ్ స్థానానికి ఆరున్నర మంది పోటీపడుతున్నారు. వార్డుల విషయానికొస్తే పోటీ కొంత తక్కువగా ఉన్నట్టుగా కనిపిస్తోంది. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ ముగిశాక పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను అధికారులు గ్రామపంచాయతీల్లోని నోటీస్ బోర్డుల్లో ప్రదర్శిస్తారు. ఈ విడతలోనూ అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 269 సర్పంచ్ పదవులకు ఎన్నికలు నోటిఫై చేయగా 1,962 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇదే జిల్లాలోని 2,206 వార్డులకు 5,606 మంది నామినేషన్లు సమర్పించారు.

**ముగిసిన రెండో విడత నామినేషన్ల ఉపసంహరణ**

ఈ నెల 14న జరగనున్న రెండో విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించి 4,332 సర్పంచ్ పదవులకు 28,278 నామినేషన్లు, 38,342 వార్డులకు 93,595 నామినేషన్లు దాఖలయ్యాయి. అయితే శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఉపసంహరణల గడువు ముగిసింది. ఆ తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాకు సంబంధించి ఇంకా పూర్తిస్పష్టత రాలేదు. ఉపసంహరణలు ముగిశాక ఈ విడతలో ఏకగ్రీవమైన సర్పంచ్ పదవులు, వార్డులకు సంబంధించిన సమీక్ష నిమిత్తం జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) సమయం ఇచ్చింది. ఈ ఉపసంహరణలు ప్రలోభాలు, బెదిరింపులు, ఇతర ఒత్తిళ్లు లేకుండా జరిగాయా లేదా అని నిర్ధారించుకున్న తర్వాతే ఏకగ్రీవాలను ప్రకటించనున్నారు. దీంతో ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు సభ్యుల సంఖ్య, వివరాలు ఆదివారమే వెల్లడవుతాయని ఎస్ఈసీ అధికారులు వెల్లడించారు.

## నేషనల్ హెరాల్డ్ కేసు:
## డీకే శివకుమార్‌కు ఈవోడబ్ల్యూ నోటీసులు

**ఆర్థిక నేరాల విభాగం పోలీసుల నుంచి పిలుపు**

**కేసులోని ఆర్థిక లావాదేవీలపై వివరణ కోరిన అధికారులు**

**విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ నోటీసులు**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు నేషనల్ హెరాల్డ్ కేసులో మరోసారి ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. కేసులోని కొన్ని ఆర్థిక విషయాలు, లావాదేవీలపై వివరణ ఇవ్వాలని నోటీసులో కోరారు. విచారణకు హాజరు కావాలని కూడా ఆదేశించినట్లు తెలుస్తోంది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో ఈ కేసు చాలాకాలంగా నడుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు విచారణ ఎదుర్కొన్నారు. ఇదే కేసులో భాగంగా గతంలో కూడా డీకే శివకుమార్‌ను ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు ప్రశ్నించాయి. తాజాగా ఆర్థిక నేరాల విభాగం పోలీసులు పంపిన నోటీసులతో ఈ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. కేసు విచారణలో భాగంగా కొన్ని కీలకమైన ఆర్థిక లావాదేవీలకు సంబంధించి డీకే శివకుమార్ నుంచి సమాచారం రాబట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ నోటీసులపై శివకుమార్ ఎలా స్పందిస్తారు, విచారణకు ఎప్పుడు హాజరవుతారనేది ఆసక్తికరంగా మారింది. ఈ పరిణామం కర్ణాటక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..
## ఏపీకి చెందిన అయ్యప్ప భక్తుల దుర్మరణం



తమిళనాడులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐదుగురు అయ్యప్ప భక్తులు ఈ ప్రమాదంలో దుర్మరణం చెందారు. రామనాథపురం జిల్లా సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారును మరో కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఏపీకి చెందిన అయ్యప్ప భక్తులు రామేశ్వరం దర్శించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రామనాథపురం జిల్లా కీజక్కరై వద్ద వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఎదురుగా వస్తున్న మరో కారు వేగంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు రెండు కార్లు నుజ్జునుజ్జయ్యాయి. సమాచారం ప్రకారం, కారులో ఉన్న ఐదుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న కీజక్కరై పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతులను విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కోరపు కొత్తవలస, గజపతినగరం మండలం మరుపల్లి గ్రామ వాసులుగా గుర్తించారు.

## డొనాల్డ్ ట్రంప్‌కు ఫిఫా శాంతి బహుమతి.. తొలి పురస్కారం ఆయనకే!

**ప్రపంచ శాంతికి కృషి చేశారంటూ ప్రశంసించిన ఫిఫా అధ్యక్షుడు**

**2026 వరల్డ్ కప్ డ్రా వేడుకలో పురస్కారం ప్రదానం**

**ఫిఫా కొత్తగా ఏర్పాటు చేసిన తొలి శాంతి బహుమతి ఇదే**

**ఇది తన జీవితంలో గొప్ప గౌరవమన్న డొనాల్డ్ ట్రంప్**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అరుదైన గౌరవం లభించింది. ఫుట్‌బాల్ క్రీడను నియంత్రించే అంతర్జాతీయ సంస్థ ఫిఫా కొత్తగా ఏర్పాటు చేసిన ‘శాంతి బహుమతి’ని (పీస్ ప్రైజ్) ఆయన అందుకున్నారు. నిన్న జరిగిన 2026 వరల్డ్ కప్ డ్రా వేడుకలో ఫిఫా అధ్యక్షుడు జియాని ఇన్ఫాంటినో ఈ పురస్కారాన్ని ట్రంప్‌కు ప్రదానం చేశారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి, ఐక్యతను ప్రోత్సహించేందుకు ట్రంప్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు ఇస్తున్నట్లు ఇన్ఫాంటినో తెలిపారు. ఈ సందర్భంగా ట్రంప్‌కు బంగారు పతకం, ఆయన పేరుతో ప్రత్యేకంగా రూపొందించిన ట్రోఫీని బహూకరించారు. “ఒక నాయకుడి నుంచి మనం కోరుకునేది ఇదే. ప్రజల గురించి ఆలోచించే నాయకుడు కావాలి. ఇది మీ బహుమతి, మీ శాంతి బహుమతి” అని ఇన్ఫాంటినో ట్రంప్‌ను ఉద్దేశించి అన్నారు. ఈ పురస్కారం అందుకోవడంపై ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. ఇది తన జీవితంలో లభించిన గొప్ప గౌరవాలలో ఒకటని పేర్కొన్నారు. తన కుటుంబ సభ్యులతో పాటు, వరల్డ్ కప్ సహ-ఆతిథ్య దేశాలైన కెనడా ప్రధాని మార్క్ కార్నీ, మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గాజాలో కాల్పుల విరమణకు ట్రంప్ చేసిన ప్రయత్నాలకు నోబెల్ శాంతి బహుమతి రావాల్సిందని ఇన్ఫాంటినో గతంలో అభిప్రాయపడ్డారు. కాగా, ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి వెనిజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడోకు లభించింది. ఆసక్తికరంగా, ఆ పురస్కారాన్ని ఆమె ట్రంప్‌కు పాక్షికంగా అంకితమిస్తున్నట్లు ప్రకటించారు. కరేబియన్‌లో డ్రగ్స్ పడవలపై దాడులు, వలసదారులపై కఠిన వైఖరి వంటి అంశాలపై ట్రంప్ ప్రభుత్వం విమర్శలు ఎదుర్కొంటున్న తరుణంలో ఈ అవార్డు రావడం గమనార్హం.

## హిల్ట్ పాలసీపై స్టేకు తెలంగాణ హైకోర్టు నిరాకరణ..

**ఇది కేవలం విధానపరమైన ప్రకటనేనన్న ప్రభుత్వ వాదనతో ఏకీభావం**

**కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు**

**కాలుష్య పరిశ్రమల తరలింపుకే పాలసీ తెచ్చామన్న అడ్వకేట్ జనరల్**

**మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమంటూ పిటిషనర్ల ఆందోళన**

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని పారిశ్రామిక భూములను ఇతర అవసరాలకు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ టౌన్‌షిప్) పాలసీపై మధ్యంతర ఉత్తర్వులు (స్టే) ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది కేవలం విధానపరమైన ప్రకటన మాత్రమేనని, ఇంకా ఎలాంటి చర్యలు ప్రారంభించలేదని అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి కోర్టుకు వివరించడంతో ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. హిల్ట్ పాలసీపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. ప్రభుత్వం నవంబర్ 22న జారీ చేసిన జీవో 27 హెచ్ఎండీఏ చట్టానికి, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా ఉందని ఆరోపిస్తూ ప్రొఫెసర్ కె. పురుషోత్తంరెడ్డి, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ శ్యాంకోసీ, జస్టిస్ చలపతిరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్‌రెడ్డి వాదిస్తూ, పారిశ్రామిక భూములను నివాస, వాణిజ్య సముదాయాలకు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై స్టే విధించకపోతే ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఈ వాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు. హైదరాబాద్‌ను “గ్రీన్ సిటీ”గా మార్చే లక్ష్యంతోనే కాలుష్య పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించేందుకు ఈ పాలసీని తెచ్చామని తెలిపారు. బాలానగర్, కూకట్‌పల్లి, కాటేదాన్ ప్రాంతాల్లో కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది కేవలం విధానపరమైన నిర్ణయమని, హెచ్ఎండీఏ చట్టం ప్రకారమే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, మాస్టర్ ప్లాన్‌ను సవరిస్తామని, అందుకు ఇంకా సమయం ఉందని స్పష్టం చేశారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, మధ్యంతర ఉత్తర్వులకు నిరాకరిస్తూ విచారణను వాయిదా వేసింది.



## ఉప్పల విజయలక్ష్మి గెలుపుకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ సంపూర్ణ మద్దతు

### రాపర్తి సురేష్ గౌడ్ నేతృత్వంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి - లింగస్వామి గెలుపుకు సంపూర్ణ మద్దతు తెలిపిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, సురేష్ గౌడ్ నేతృత్వంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సూరపల్లి గణేష్ తదితరులు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుకుల బాలకృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుత్త ప్రేమ్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ నారాయణపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి, రాచకొండ రమేష్ బాబు, రాపర్తి సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు




## ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### రాయికల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 6జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ శనివారం రోజు రాయికల్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, నమోదు చేసిన రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదిదారుడి తో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం అల్లిపూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. అదనపు ఎస్పీ వెంట డిఎస్పీ రఘు చందర్, రూరల్ సీ.ఐ సుధాకర్ , ఎస్.ఐ సుధీర్ రావు ఉన్నారు.

## అభివృద్ధి చేసే చేతికే ఆయుధం ఇద్దాం.! ఊరికి సేవ చేసేవాడికె అవకాశం ఇద్దాం.!

### మన ఊరు - మన ఓటు గ్రామ అభివృద్ధి మన బాధ్యత - మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మాజీ గ్రామ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ వార్త మిర్రర్ ప్రతినిధితో మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే అభివృద్ధి చేసే వారికి ఆయుధం ఇవ్వాలని అన్నారు, గత ఏడు సంవత్సరాలుగా గ్రామా అభివృద్ధికి గ్రామ ప్రజలకు సేవ చేస్తున్న వారికే అవకాశం ఇవ్వాలని తెలిపారు, ఉప్పల లింగస్వామి అధికార పార్టీలో ఉంటూ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడిగా గ్రామాన్ని అభివృద్ధి చెందాలని ఒక లక్ష్యంతో ఏడు సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, మనలో ఒక్కడి గా.! మన మధ్య తిరుగుతున్న ఆ నాయకుడికి అవకాశం కల్పిస్తే మన గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు, అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అండతో, మునుగోడు ఎమ్మెల్యే రాజన్న ఆశీస్సులతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి మన ముందుకు సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ అభ్యర్థిగా ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి గారికి మన ఊరు- మన ఓటు- మన బాధ్యతగా వారిని గెలిపించుకొని గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు,



## వెంకటాపూర్ దేవస్థానంలో ప్రగతి పాఠశాల చిన్నారుల సందడి

వార్త మిర్రర్ రాయికల్ డిసెంబర్ 6:

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలకు చెందిన రెండో తరగతి నుండి నాలుగో తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ%-%విద్యార్థులు పిక్నిక్ సందర్భంగా కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. దేవాలయ ప్రాంగణంలోని విస్తారమైన మైదానంలో చిన్నారులు ఉల్లాసంగా, ఉత్సాహంగా ఆటపాటలతో, నృత్యాలతో అలరిస్తూ సేదతీరారు. అంతా ఒకే చోట సామూహికంగా భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లా?డుతూ, విద్యార్థుల్లో సానుకూల దృక్పథం, సామూహిక భావన, సంస్కృతి %-%సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి పర్యటనలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు సంతోషంగా పాల్గొని పిక్నిక్ను ఆనందంగా గడపడంతో ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు స్వామి, గోపాల్ రెడ్డి, మహేష్, స్వప్న, లావణ్య, శ్వేత, అక్షయ,సునీత, సుప్రజ, మనీషా, శంషియ , విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థులనే గెలిపించండి

### భాజపా జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు విజ్ఞప్తి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 6స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థులనే అఖండ మెజారిటీ తో గెలిపించాలని భాజపా జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు రాయికల్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గ్రామాల అభివృద్ధి కొరకు అనేక నిధులను కేటాయిస్తున్నారని. నిజామాబాదు పార్లమెంట్ ఎంపీ ధర్మపురి అరవింద్ కృషితో అనేక గ్రామాలలో అభివృద్ధి నిధులు కేటాయించారని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మహిళలకు పెద్దపీట వేసి అందిస్తున్నారని మేకిన్ ఇండియా స్ఫూర్తితో యువకులను శక్తివంతులుగా తయారుచేసి వారికి ఎన్నో ప్రోత్సాహకాలను అందిస్తున్నారు. అనేక సంక్షేమ పథకాలను అందించి ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల రోడ్లను విస్తరించి దేశంలోని అన్ని రంగాలకు అధిక నిధులను కేటాయిస్తూ రాష్ట్రాలను అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని, రానున్న రోజులలో మోడీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి కొరకు అధిక నిధులను కేటాయిస్తారని కావున రాయికల్ మండల గ్రామాల ఓటర్లు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల్లో నూతన వెలుగుకు శ్రీకారం చుట్టాలని ఈ సందర్భంగా వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్, మండల పట్టణ అద్యక్షులు ఆకుల మహేష్, కురుమ మల్లారెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ రాజనాల మధు, ప్రధాన కార్యదర్శిలు ఏనుగు రవీందర్ రెడ్డి, కునరపు భూమెష్, సంజీవ్, ఉపాధ్యక్షులు సంకోజి మహేష్, కడార్ల శ్రీనివాస్, అల్లె నరసయ్య, కార్యదర్శులు నల్లాల శేఖర్, సంకటాల సత్తన్న, సబితరెడ్డి, నాయకులు మచ్చ నారాయణ, సామల్ల సతీష్, బోడుగం శ్రీకాంత్ రెడ్డి, శ్రీరామ్ గౌడ్, అందే శంకర్, చీపెల్లి నరసయ్య, శ్రీ గద్దె సుమన్, రవీందర్, శేఖర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టిని కాపాడండి భవిష్యత్తును నిలబెట్టండి

### ప్రపంచ నేల దినోత్సవం సందర్బంగా రైతు అవగాహనా సదస్సు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 5ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వ్యవసాయ శాఖ జగిత్యాల, కోరమండల్ ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ రైతు వేదికలో ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా రైతు అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఎడిఆర్ ఇన్చార్జ్ డాక్టర్ ఎన్. సంధ్య కిషోర్, మృత్తిక శాస్త్రవేత్తలైన డాక్టర్ పి. రవి, డాక్టర్ ఎన్. సాయినాథ్, సి. హెచ్. వేణు రెడ్డి అలాగే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థాన వివిధ విభాగాల శాస్త్రవేత్తలు, రాయికల్ మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్, ఏఈఓ సతీష్, కోరమండల్ సీనియర్ అగ్రనమిస్ట్ వినోద్, ఏరియా మేనేజర్ సురేష్, పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముందుగా డాక్టర్ ఎన్. సాయినాథ్ భూసార పరీక్ష నేలలోని పోషకాలు - నేల ఆరోగ్యం గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. తదుపరి డాక్టర్ పి.రవి నేల ఆరోగ్యం, భూసారం యొక్క పెరుగుదలకు చేపట్టాల్సిన చర్యలలో భాగంగా పచ్చిరొట్ట ఎరువులు, సేంద్రియ ఎరువులు, అలాగే పంట శేషాలను కాల్చకుండా నేలలో కలియదున్ను కోవడం ద్వారా సేంద్రియ కార్బనాన్ని పెంపొందించుకుంటూ అన్ని రకాల పోషకాల లభ్యతను పెంచడం ద్వారా నాణ్యమైన, అధిక దిగుబడులను పొందడంతో పాటు నేల ఆరోగ్యాన్ని పెంపొందించుకుంటూ మట్టిని కాపాడండి భవిష్యత్తును నిలబెట్టండి అనే నినాదాన్ని ఇవ్వడం జరిగింది. తర్వాత ఏడిఆర్ ఇన్చార్జ్ డాక్టర్ ఎన్. సంధ్య కిషోర్ మాట్లాడుతూ నేల ఆరోగ్యం కాపాడుకుంటూ సస్యరక్షణ ఎరువుల యాజమాన్యాన్ని భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా చేపట్టాలని తెలియజేశారు. తదుపరి జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గిస్తూ, తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడులను పొందుతూ నేల ఆరోగ్యాన్ని, అలాగే పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 50 మంది రైతులకు భూసార పరీక్ష ఫలిత పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ విభాగాల వ్యవసాయ శాస్త్రవేత్తలు నేలను వాతావరణాన్ని పరిరక్షించుకుంటూ, వివిధ పంటలలో చీడపీడల యాజమాన్యం చేపడుతూ రసాయన అవశేషాలు లేకుండా నాణ్యమైన అధిక దిగుబడులు పొందుటకు చేపట్టాల్సిన చర్యలను వివరించడం జరిగింది. అనంతరం కోరమండల్ వారి ఆర్థిక సౌజన్యంతో రైతులందరికీ మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపుగా 150 మంది రైతులు పాల్గొనగా అందులో అధిక సంఖ్యలో యువ రైతులు ఉండడం అనేది గమనార్హం. ఈ రైతులందరూ కూడా తమ యొక్క పంటలలో వచ్చే వివిధ సమస్యలని అడిగి, వివిధ విభాగ శాస్త్రవేత్తల ద్వారా వాళ్ళ యొక్క సమస్యలను నివృత్తి చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతులు అదేవిధంగా శాస్త్రవేత్తలు, వ్యవసాయ విభాగ అధికారులు, కోరమండల్ అధికారులు, రాయికల్ మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్తలు డా. పి. రవి, ఎన్. సాయినాథ్, వేణు రెడ్డి, డా. ఎన్. సంధ్యకిషోర్, పి. స్పందన, కె. రాజేశ్, పి. మధుకర్, కె. స్వాతి, పి.రామకృష్ణ, ఎన్. సుమలత, వై . స్వాతి, బి. శ్రీలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఏడిఏ తిరుపతి నాయక్, ఏవో. ముక్తేశ్వర్, ఎఫ్ పి ఓ చైర్మన్ అత్తినేని శంకర్, డైరెక్టర్లు తిరుమల శంకర్, అత్తినేని రాజన్న, బొజ్జ దేవేందర్ రావు, కొండపలకుల రత్నాకర్ రావు, ఓరుగంటి రాజలింగం, మెక్కొండ రాంరెడ్డి, పుప్పాల రాజారెడ్డి, సిఈఓ కొల్లూరి రాకేష్, రాజేష్, ఏఈఓ సతీష్, కోరమండల అధికారులు: వి వినోద్- సీనియర్ అగ్రనమిస్ట్, ఏరియా మేనేజర్ సురేష్ పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి విశ్వ మానవుడు భారతరత్న అణగారిన వర్గాల దళపతి 69వ వర్ధంతి. వేడుకలు





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 06

భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి విశ్వ మానవుడు భారతరత్న అణగారిన వర్గాల దళిత గిరిజన పీడిత ప్రజల ఆశాజ్యోతి స్వేచ్ఛ సమానత్వం సమ సమాజానికి సమానత్వాన్ని కల్పించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం చౌటుప్పల్ పట్టణ కమిటీ అధ్యక్షుడు బోదుల లింగస్వామి ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రం లో వలిగొండ రోడ్డు లో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. తనంతరం మాట్లాడుతూ బానిస సంకెళ్లను తెంచి భారత రాజ్యాంగాన్ని రచించి అట్టడుగు వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పించి ఓటు హక్కును అందించిన మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అని తెలిపారు డిసెంబర్ 06 1956న తండ్రి అంబేద్కర్ అస్తమించాలని ఆయన చూపించిన మార్గంలో నడుచుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆదిజాంబావ యువజన సంఘం అధ్యక్షులు బోదుల నర్సింహా, అంబేద్కర్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆరుట్ల శేఖర్,కమిటీ ఉపాధ్యక్షులు ఉదరి రాకేష్ ,ఆరుట్ల రాజు, గౌరవ అధ్యక్షులు,ఆరుట్ల యాదయ్య , ఆరుట్ల యాదయ్య , బోదుల బిక్షపతి , ఉదరి యాదయ్య , ఆరుట్ల నర్సింహా, పూర్రు యాదయ్య, బోదుల రామచంద్ర, ఆరుట్ల లింగస్వామి , ఉదరి గణేష్ , బోదుల పరమేష్ ,పురు శంకర్ , ఉదరి రాకేష్ , , వెంకటేష్, మైపాల్ తదితరులు పాల్గొన్నారు..

## పీఎం శ్రీ స్కూల్స్ ఆటల పోటీలలో తెలంగాణ మోడల్ ఇటిక్యాల స్కూల్ విజయ దుందుభి...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 6

శుక్రవారం, శనివారం జరిగిన పీఎం శ్రీ స్కూల్స్ ఆటల పోటీలలో తెలంగాణ మోడల్ ఇటిక్యాల స్కూల్ విజయ దుందుభి... జగిత్యాల జిల్లా స్వామి వివేక నంద మినీ స్టేడియం లో జిల్లాలోనీ 16 పీఎం శ్రీ స్కూల్ లు ఆటల పోటీలలో బాల బాలికలు కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో,100 మీటర్ రన్, షాట్ పూటు, లాంగ్ జంప్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలలో ఇటిక్యాల మోడల్ స్కూల్ కబడ్డీలో బాలురు, బాలికలు ప్రథమ స్థానంలో, వాలీబాల్ లో బాలురు బాలికలు ప్రథమ స్థానంలో నిలిచి పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయ్యారూ అని ప్రిన్సిపాల్ పుదరి నర్సయ్య తెలిపారు. మంచి ఫలితాలు సాధించడం లో, విద్యార్థులకు మంచి తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు వంగల కిషోర్ కుమార్ ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామ పెద్దలు అభినందించారు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ టిఎస్ఆధ్వర్యంలో అంబేద్కర్ 69వ వర్ధంతి



దేవరకొండ డిసెంబర్ 06 వార్త మిర్రర్ :భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి విశ్వ మానవుడు భారతరత్న అణగారిన వర్గాల దళిత గిరిజన పీడిత ప్రజల ఆశాజ్యోతి స్వేచ్ఛ సమానత్వం సమ సమాజానికి సమానత్వాన్ని కల్పించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా దేవరకొండ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అందుగుల సైదులు గారు మాట్లాడుతూ బానిస సంకెళ్లను తెంచి భారత రాజ్యాంగాన్ని రచించి అట్టడుగు వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పించి ఓటు హక్కును అందించిన మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అని తెలిపారు డిసెంబర్ 06 1956న తండ్రి అంబేద్కర్ అస్తమించాలని ఆయన చూపించిన మార్గంలో నడుచుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కొమ్ము ఉదయ్ కుమార్ తరి గోవర్ధన్ భాస్కర్ శివ గోపి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి....ఎన్.రాంచందర్ రావు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 6..దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి ని పురస్కరించుకొని లాలాపేట లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితానికి సంబంధించిన ఐదు ముఖ్యమైన ప్రదేశాలను పంచ తీర్థులుగా గుర్తించి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, ఆయన వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అభివృద్ధి చేసిందన్నారు. ఈ ప్రాజెక్టులో ఆయన జన్మస్థలం నుండి ఢిల్లీలోని మహాపరినిర్వాణ వంటి ప్రదేశాలను పర్యాటక , స్మారక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల సారంగ పాని,డివిజన్ ప్రెసిడెంట్ ఉపేందర్ యాదవ్, రమువర్మ, సుక్క గణేష్,పొచయ్య యాదవ్,శ్రీనివాస్ చారి,కరుణా కర్ పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలిపిన జరుపుల లక్ష్మీ తిరుపతి

దేవరకొండ డిసెంబర్ 06 వార్త మిర్రర్ ::

మహిళల సంక్షేమం కోసం ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుందని వాళ్లను కోటీశ్వరులను చేయడమే ముఖ్యంగా ముందుకు వెళ్తుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మీ తిరుపతి అన్నారు. దేవరకొండలో జరిగిన ప్రజా పాలన ప్రజా విజయత్సవాలు కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మీ తిరుపతి. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కు ప్రజా పాలన ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించడానికి కుటుంబ ఆర్థిక శ్రేయస్సును బలవబోధయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని ఆమె తెలిపారు. అంతేకాకుండా ప్రజాపాలనలో ముందడుగు దిశాల ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం గొప్ప ముందడుగుగా అడుగులు వేస్తుందని ఆమె పేర్కొన్నారు. మహిళల సంక్షేమం కోసం వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నారని మహిళలకు ప్రత్యేకంగా పలు శిక్షణను కూడా అందిస్తున్నారని ఆమె తెలిపారు.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు, ముడుపు సమర్పణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 6

శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో, చింత కుంట చెరువు దగ్గర, జగిత్యాల కుంకుమ పూజలు. జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో మార్గశిర మాసం, శుక్ల పక్షం, శుక్రవారం పాడ్యమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, శ్రీనిజ, త్రివేణి, కమలి, హర్షిని, రుచిత, నీరజ, ఉషా రాణి, రమ్య, సన్నిహిత, అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో భారీగా చేరికలు

### అగర్ మియగూడ నుంచి తరలివచ్చిన మహిళలు

### మంచి అభ్యర్థులను ఎన్నుకోండి: లక్ష్మారెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06 : మహేశ్వరం నియోజకవర్గంలో భారీగా బీజేపీ, బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వలసలు కొనసాగుతున్నాయి. శనివారం కందుకూరు మండలం అగర్ మియగూడ నుంచి మహిళలు, సీనియర్ నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు.అగర్ మియగూడ సీనియర్ నాయకులు ఈర్లపల్లి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో తుక్కుగూడ కార్యాలయంలో కేరళ సమక్షంలో చేరారు.బీజేపీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డు మెంబర్ నీరటి రమేష్ ముదిరాజ్, నరసింహా, లక్ష్మమ్మ సహా పలువురు నాయకులకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు కిచ్చెన్నఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... గ్రామాభివృద్ధి అధికారంలో ఉన్న హస్తం పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున మంచి అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు .పెద్దసంఖ్యలో మహిళలు, యువకులు, ఇతర పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ లో చేరటం సంతోషమన్నారు. నిలబెట్టిన సర్పంచ్, వార్డు సభ్యులందరినీ భారీ మేజార్టీతో గెలిపిం చుకుం టామని నినాదించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల నాయకులు పాల్గొన్నారు.

## ఎంఐఎం మెప్పు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు - ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

### బడంగ్ పెట్ ను ప్రత్యేక జోన్ గా వెంటనే ప్రకటించాలి - శ్రీరాములు అందెల




వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06 :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఉన్న 27 అర్బన్ మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో విలనం చేస్తూ వాటికి జోన్ లను కేటాయిస్తూ విడుదలైనటువంటి జీవోలో భాగంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను సౌత్ జోన్ లో ఉన్నటువంటి చార్మినార్ జోన్ లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ శనివారం కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డి ల ఆధ్వర్యంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బడంగ్పేట్ కో బచావో కార్యక్రమంలో భాగంగా నిర్వహించినటువంటి మహాధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ మెప్పు కోసమే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుందని... మెజారిటీ ప్రజల అభిప్రాయానికి గౌరవించి వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి యావత్ తెలంగాణ ప్రజలందరూ తగిన గుణపాఠం చెప్తారని మండిపడ్డారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ బడంగ్ పేటను చార్మినార్ లో విలీనం చేయడం ద్వారా మరో 20 సంవత్సరాలు మన ప్రాంతం వెనుకబడుతుందని ఎలాంటి అభివృద్ధికి నోచుకోమని తెలిపారు. పాతబస్తీ లోని హిందువులందరూ అక్కడి బాధలు భరించలేక ఈ ప్రాంతంలో ప్రశాంతంగా నివసిస్తున్నారని మళ్లీ ఈ ప్రాంతాన్ని తీసుకెళ్లి చార్మినార్ లో కలిపి వారి మనోభావాలను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి దెబ్బతీసిందని ఆరోపించారు. వెంటనే బడంగ్ పేట్ ను ప్రత్యేక జోన్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ నాయకులు, వివిధ కాలనీ అధ్యక్షులు, వివిధ కుల సంఘాల నేతలు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతును తెలిపారు.



## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న శ్రీరాములు అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06 : మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ గ్రామం లోని చప్పిడి అడవి రెడ్డి గార్డెన్ లో బంగారు శ్రీకాంత్ అయ్యప్ప స్వామి పదునెట్టాంబడి మహా పడిపూజను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై అయ్యప్ప స్వామి వారికి ఎంతో వైభోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి బీజేవైఎం రాష్ట్ర నాయకులు శూరకర్ణ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్ బంగారు రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబెద్కర్ వర్ధంతి వేడుక



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 6...

ఆయా పార్టీలకు అతీతంగా నాయకులు కార్యకర్తలు కలిసి ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్య క్షుడు ఏర్పుల నర్సింగరావు, బిజెపి అర్బన్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నరసింహారావు, గౌడల్లి రామకృష్ణ, ఏర్పుల చిన్న, ఊట్కూరి కుమార్ గౌడ్, దర్శన్ గౌడ్, మామిగల సంతోష్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కొరపాక అంజి మాదిగ, రమేష్, యోగేష్, రామకృష్ణ రెడ్డి, వంశీ, నరేష్ ఆధ్వర్యంలోభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి కార్యక్రమం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు.



## రాష్ట్ర వంజరి సంఘ కార్యాలయాన్ని సందర్శించిన మహారాష్ట్ర వంజరి ప్రముఖులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 05: తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఉప్పల్ భగాయత్ వంజరి కుల రాష్ట్ర ఆత్మగౌరవ భవనాన్ని అటు తార్నాక లో గల రాష్ట్ర వంజరి కుల సంఘం కార్యాలయాన్ని మహారాష్ట్ర కు చెందిన వంజరి ప్రముఖులు సందర్శించారు.తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా మహారాష్ట్ర నుండి వంజరి కుల ప్రముఖులు మహారాష్ట్ర హైకోర్టు అడ్వకెట్ అజయ్ ముండే, పూణే కు చెందిన న్యాయవాది విజయ్ దాత్రిక, ఇతర ప్రముఖులు ఉప్పల్ బాగాయత్, తార్నాక సంఘ కార్యాలయనికి విచ్చేసి అతిథ్యం స్వీకరించారు. కాగా వారిని రాష్ట్ర అధ్యక్షులు కాలేరు నరేందర్, ప్రధాకార్యదర్శి కాందారి వెంకటేశం, ప్రచార కమిటీ చైర్మన్ కాలేరు రామోజీ, బిజెపి సీనియర్ నేత వై కృష్ణ , కాంటోన్మెంట్ బిజెపి నేత బానుక మల్లికార్జున్, కరిపే ప్రవీణ్, ఆముద లక్ష్మణ్, సాలవేరు దేవిక,రాష్ట్ర కార్యాలయ నిర్వాహకులు పటేరి రాజు , నాయకులు వంజరి నాగరాజు సాధరంగా ఆహ్వానించి సన్మానించారు.ఈసందర్భంగా మహారాష్ట్ర ప్రతినిధులు తెలంగాణ వంజరి సంఘం కార్యవర్గం చేస్తున్న అభివృద్ధిని ప్రశంసించారు.



## లాలాగూడ వర్క్ షాప్ లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 6....లాలాగూడ లోని రైల్వే వర్క్ షాప్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.క్యారేజ్ వర్క్ షాప్ అసిస్టెంట్ సెక్రటరీ గొల్లూరి వెంకటేష్ దేవరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో రైల్వే ఉద్యోగులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ బి సాయి వరప్రసాద్, బి.నర్సింగ్ రావు, వినోద్ బాబు, రవిశంకర్, షకీల్ అహ్మద్, కౌశల్, కర్పాకర్, వేణు, దేవిలాల్ తదితరులు పాల్గొన్నారు

## తాజ్ పూర్ గ్రామ సర్పంచిగా ర్యాకల సంతోష కు అవకాశం ఇవ్వాలే.! గ్రామంలోని ప్రతి ఇంటికి సంక్షేమాలు అందాలే..

### గ్రామానికి సేవలు చేసేవారినే గెలిపించండి... గ్రామ అభివృద్ధికి బాట వేయండి...



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ సర్పంచిగా ర్యాకల సంతోష- శ్రీనివాస్ గ్రామ ప్రజల ఆశీస్సులు, అభిమానాలు చూపాలని, గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని తెలిపారు, నాడు ఉప సర్పంచ్ గా గ్రామంలో అభివృద్ధిలో ముందున్నానని, మా వారి ఆర్ ఎస్ కె ఫౌండేషన్ నుంచి ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై, గ్రామ ప్రజల కంటి పరీక్షలు, విద్యార్థిని విద్యార్థుల ఉన్నత విద్య కోసం చేసిన సేవలు, క్రీడాకారులకు క్రీడ అభిమానులకు అందించిన క్రీడా స్ఫూర్తి, గ్రామంలోని ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడ్డ మాకు మన గ్రామ ప్రజల ఆశీస్సులు కావాలని, మీ ఆశీస్సులతో గ్రామ సర్పంచ్ గా గ్రామాన్ని మరింత అభివృద్ధిగా చేస్తానని హామీ ఇస్తున్నాం.! ర్యాకల సంతోష - శ్రీనివాస్ నేడు గ్రామ అభివృద్ధి కోసం గ్రామ సర్పంచ్ గా పోటీ చేసి మీ ముందుకు వస్తున్నాను, మన గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని, గ్రామంలోని విద్య, ఉపాధి, యువతకు ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకే గత సేవలతోపాటు మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామని తెలిపారు, గ్రామ ప్రజల ఆదరణతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని నాకు కల్పించాలని తెలిపారు ర్యాకల సంతోష- శ్రీనివాస్



## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు ఘన నివాళి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 6 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టి టి యూ సీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి తార్నాక డివిజన్, లాలాపేట లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశంలో ఉన్న బహుజనులకు చట్టపరమైన సర్వ హక్కులు రాజ్యాంగంలో కల్పించి మన జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్ ఆశయాలను మరకూడదన్నారు. ఈ కారక్రమంలో స్థానిక జై భీమ్ సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టంపేట లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 6



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం జగిత్యాల జిల్ల రాయికల్ మండలం కిష్టంపేట లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల స్థానిక నాయకులు సిరిపురం సత్తయ్య, జోగినిపెల్లి తిరుపతి గౌడ్, తిరుమల శంకర్, అబ్దుల్ రహీమ్, చాంద్ పాషా, మారంపెల్లి గంగారాం, దళిత సంఘాల నాయకులతో పాటు పలువురు పాల్గొన్నారు.



## డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి:...

## ఘనంగా నివాళులు అర్పించిన టీయూడబ్ల్యూజే నాయకులు....

చందానగర్ వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతిని పురస్కరించుకుని, శేరిలింగంపల్లి నియోజకవర్గం, చందానగర్‌లో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (%ఖఔజీ%) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా పాల్గొన్నారు. ఆయన అంబేద్కర్ గారి చిత్రపటానికి, విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జాయింట్ సెక్రటరీ షకీల్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్తో పాటు, జర్నలిస్టులు, షఫీ, ప్రవీణ్, శశికాంత్, ప్రవీణ్ కుమార్, యాసీన్, నర్సింహా సాగర్ తదితరులు ఉన్నారు. వీరందరూ డాక్టర్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.....

## అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న 3000 మంది....



.శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్న ప్రసాద భోజన కార్యక్రమం 161 పూర్తి చేసుకుంది. 161 వ శనివారం అన్మదాన కార్యక్రమంలో సుమారు 3000 వేల మంది పాల్గొన్నారు. హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇది క్రికెట్ మ్యాచ్ కాదు మామ

## వికెట్ల పండుగ..బౌలర్ల దెబ్బకు బ్యాట్స్‌మెన్ బెంబేలు





సుదీర్ఘకాలంగా క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించే యాషెస్ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ పెర్త్ లో ప్రారంభమైంది. మొదటి రోజు ఆటలోనే ఈ మ్యాచ్ అభిమానులను థ్రిల్‌కు గురిచేసింది. ఒకే రోజు ఏకంగా 19 వికెట్లు నేలకూలాయి. ఈ రోజు ఆట మొత్తం ఫాస్ట్ బౌలర్ల ఆధిపత్యం నడిచింది. 1: సుదీర్ఘకాలంగా క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించే యాషెస్ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ పెర్త్ లో ప్రారంభమైంది. మొదటి రోజు ఆటలోనే ఈ మ్యాచ్ అభిమానులను థ్రిల్‌కు గురిచేసింది. ఒకే రోజు ఏకంగా 19 వికెట్లు నేలకూలాయి. ఈ రోజు ఆట మొత్తం ఫాస్ట్ బౌలర్ల ఆధిపత్యం నడిచింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ఇంగ్లండ్‌ను కూల్చగా ఆ తర్వాత ఇంగ్లండ్‌కు చెందిన బెన్ స్టోక్స్ ఆస్ట్రేలియాను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 9 వికెట్లు కోల్పోయి 123 పరుగులు చేసింది. ఇంగ్లండ్ స్కోరు కంటే ఇంకా 49 పరుగులు వెనుకబడి ఉంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ ఆ నిర్ణయం బెడిసికొట్టింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ మొదటి రోజు, మొదటి ఓవర్ చివరి బంతికే జాక్ క్రాలీని డకౌట్ చేసి ఇంగ్లండ్‌ను దెబ్బ తీశాడు. ఇంగ్లండ్ 39 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత ఓలీ పోప్ (46 పరుగులు), హ్యారీ బ్రూక్ (52 పరుగులు) మధ్య 55 పరుగుల భాగస్వామ్యం కొంత ఊరటనిచ్చింది. 5 వికెట్లకు 160 పరుగులు చేసి పటిష్ట స్థితిలో ఉన్న ఇంగ్లండ్, హ్యారీ బ్రూక్ 51 పరుగుల వద్ద ఔట్ అయిన తర్వాత ఒక్కసారిగా కుప్పకూలింది. తరువాత 12 పరుగుల్లోనే మిగిలిన ఐదు వికెట్లు కోల్పోయి, ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 172 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా తరఫున మిచెల్ స్టార్క్ ఒక్కడే 7 వికెట్లు తీసి ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు.


## టీమిండియా బౌలర్లకు చుక్కలు చూపించిన

## బంగ్లాదేశ్.. 18 బంతుల్లో 48 రన్స్ చేసిన మెహరూబ్

రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ %ూ% జట్టు టీమిండియా %ూ% ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత ఓవర్లలో దూకుడుగా ఆడి భారత్‌కు 195 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించింది. చివరి వరకు నిలకడగా ఆడిన హబీబుర్ రెహమాన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో రాణించగా, ఆఖర్లో వచ్చిన బ్యాట్స్‌మెన్ ఎస్ఎం మెహరూబ్ భారత బౌలర్లకు చుక్కలు చూపించాడు. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ %ూ% జట్టు టీమిండియా %ూ% ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత ఓవర్లలో దూకుడుగా ఆడి భారత్‌కు 195 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించింది. చివరి వరకు నిలకడగా ఆడిన హబీబుర్ రెహమాన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో రాణించగా, ఆఖర్లో వచ్చిన బ్యాట్స్‌మెన్ ఎస్ఎం మెహరూబ్ భారత

# మామూలు మ్యాచ్ కాదు.. ట్విస్ట్?ల మీద ట్విస్టులు..

# ఆఖరికి వైడ్ బాల్?తో గెలిచి ఫైనల్?కు వెళ్లిన బంగ్లాదేశ్




రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూ% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూ% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. అయితే, సూపర్ ఓవర్ లో మాత్రం భారత్‌కు దారుణ అనుభవం ఎదురైంది. ఆఖరికి ఒకే ఒక్క వైడ్ బాల్ కారణంగా బంగ్లాదేశ్ అద్భుత విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. ఈ ఓటమితో టోర్నమెంట్‌లో భారత్ ప్రయాణం ముగిసింది. 195 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన భారత్ %ూ% జట్టుకు ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వైభవ్ సూర్యవంశీ (15 బంతుల్లో 38 రన్స్), ప్రియాన్ష్ ఆర్య (23 బంతుల్లో 44 రన్స్) మెరుపు ఇన్నింగ్స్‌లతో దూసుకుపోయారు. ఆ తర్వాత కెప్టెన్ జితేష్ శర్మ కూడా 23 బంతుల్లో 33 పరుగులు చేసి పోరాడాడు. చివరి 6 బంతుల్లో భారత్‌కు గెలవడానికి 16 పరుగులు అవసరం కాగా, అశుతోష్ మూడవ బంతికి సిక్సర్, నాలుగో బంతికి ఫోర్ కొట్టి ఉత్కంఠను పెంచాడు. ఆఖరి బంతికి హర్ష్ దూబే 3 పరుగులు తీయడంలో విజయం సాధించడంతో స్కోరు 194 పరుగుల వద్ద నిలిచి మ్యాచ్ టై అయింది. మ్యాచ్ టై అవ్వడంతో విజేతను నిర్ణయించడానికి సూపర్ ఓవర్ అనివార్యమైంది. అయితే ఈ చిన్న పోరాటంలో భారత జట్టు దారుణంగా విఫలమైంది. సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ జట్టు తరఫున కెప్టెన్ జితేష్ శర్మ, ఆశుతోష్ శర్మ కనీసం ఒక్క పరుగు కూడా చేయకుండానే తొలి రెండు బంతులకే ఔట్ అయ్యారు. దీంతో భారత ఇన్నింగ్స్ సున్నా పరుగులకే ముగిసింది. కేవలం ఒకే ఒక్క పరుగు లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ కూడా సూపర్ ఓవర్ లో తొలి బంతికే యాసిర్ అలీ వికెట్ కోల్పోయింది. అయితే, అదృష్టం బంగ్లాదేశ్ వైపు ఉండటంతో భారత బౌలర్ వేసిన రెండో బంతి వైడ్ అంపైర్ ప్రకటించారు. దీంతో వైడ్ ద్వారా వచ్చిన ఆ ఒక్క పరుగుతో బంగ్లాదేశ్ %ూ% జట్టు ఉత్కంఠభరితమైన ఈ సెమీ-ఫైనల్‌లో విజయం సాధించి నేరుగా ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినా వైభవ్ సూర్యవంశీ (38), ప్రియాన్ష్ ఆర్య (44), జితేష్ (33) బాగా ఆడినా చివరికి సూపర్ ఓవర్‌లో వైడ్ బాల్ రూపంలో వచ్చిన అదృష్టం బంగ్లాదేశ్‌ను గెలిపించింది. మామూలు మ్యాచ్ కాదు.. ట్విస్ట్?ల మీద ట్విస్టులు.. ఆఖరికి వైడ్ బాల్?తో గెలిచి ఫైనల్?కు వెళ్లిన బంగ్లాదేశ్ రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూ% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూ% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. అయితే, సూపర్ ఓవర్ లో మాత్రం భారత్‌కు దారుణ అనుభవం ఎదురైంది. ఆఖరికి ఒకే ఒక్క వైడ్ బాల్ కారణంగా బంగ్లాదేశ్ అద్భుత విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. ఈ ఓటమితో టోర్నమెంట్‌లో భారత్ ప్రయాణం ముగిసింది. 195 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన భారత్ %ూ% జట్టుకు ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వైభవ్ సూర్యవంశీ (15 బంతుల్లో 38 రన్స్), ప్రియాన్ష్ ఆర్య (23 బంతుల్లో 44 రన్స్) మెరుపు ఇన్నింగ్స్‌లతో దూసుకుపోయారు. ఆ తర్వాత కెప్టెన్ జితేష్ శర్మ కూడా 23 బంతుల్లో 33 పరుగులు చేసి పోరాడాడు. చివరి 6 బంతుల్లో భారత్‌కు గెలవడానికి 16 పరుగులు అవసరం కాగా, అశుతోష్ మూడవ బంతికి సిక్సర్, నాలుగో బంతికి ఫోర్ కొట్టి ఉత్కంఠను పెంచాడు. ఆఖరి బంతికి హర్ష్ దూబే 3 పరుగులు తీయడంలో విజయం సాధించడంతో స్కోరు 194 పరుగుల వద్ద నిలిచి మ్యాచ్ టై అయింది. మ్యాచ్ టై అవ్వడంతో విజేతను నిర్ణయించడానికి సూపర్ ఓవర్ అనివార్యమైంది. అయితే ఈ చిన్న పోరాటంలో భారత జట్టు దారుణంగా విఫలమైంది. సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ జట్టు తరఫున కెప్టెన్ జితేష్ శర్మ, ఆశుతోష్ శర్మ కనీసం ఒక్క పరుగు కూడా చేయకుండానే తొలి రెండు బంతులకే ఔట్ అయ్యారు.

## 6,6,6,6,6,6 సిక్సర్ల సునామీ.. 12 బంతుల్లో 50 రన్స్.. విధ్వంసం సృష్టించిన బ్యాటర్లు





రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్‌మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్‌మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. కేవలం చివరి 12 బంతుల్లోనే 50 పరుగులు రాబట్టడంతో బంగ్లాదేశ్ %ూ% జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 194 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ అనూహ్య విధ్వంసానికి కారణం మెహరూబ్ హసన్ మెరుపు ఇన్నింగ్స్. సాధారణంగా టీ20 క్రికెట్‌లో 19వ ఓవర్ అత్యంత కీలకం. ఈ ఓవర్‌ను వేసిన భారత బౌలర్ నమన్ ధీర్ బంగ్లా బ్యాట్స్‌మెన్ మెహరూబ్ హసన్ చేతిలో దారుణంగా దెబ్బతిన్నాడు. ఈ ఓవర్‌ను మెహరూబ్ సిక్సర్‌తో ప్రారంభించాడు. ఆ తర్వాత మూడవ, నాల్గవ బంతుల్లో వరుసగా మరో రెండు సిక్సర్లు కొట్టాడు. ఐదో బంతిని ఫోర్ కొట్టిన మెహరూబ్, ఆఖరి బంతిని కూడా మళ్లీ సిక్సర్‌గా మలిచాడు. ఈ ఓవర్‌లో మొత్తం 28 పరుగులు వచ్చాయి. 19వ ఓవర్‌లో 28 పరుగులు వచ్చిన తర్వాత, చివరి ఓవర్‌లో కూడా బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ ఏమాత్రం తగ్గలేదు. చివరి ఓవర్ బౌలింగ్ చేసిన వైశాఖ్ విజయ్ కుమార్ కూడా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఈ ఓవర్‌లో మొత్తం 22 పరుగులు వచ్చాయి. యాసిర్ అలీ రెండు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టగా, చివరి బంతికి మెహరూబ్ హసన్ మళ్లీ సిక్సర్ కొట్టాడు. దీంతో 18 ఓవర్లలో 144 పరుగుల వద్ద ఉన్న బంగ్లాదేశ్ స్కోరు, చివరి రెండు ఓవర్లలో 50 పరుగులు రావడంతో 194 పరుగులకు చేరుకుంది. ఈ భారీ స్కోరు సాధించడంలో ఇద్దరు బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్లు ముఖ్యపాత్ర పోషించారు. ఓపెనర్ హబీబుర్ రెహమాన్ సోహన్ 46 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో అత్యధికంగా 65 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు స్థిరత్వం అందించాడు. చివరిలో బ్యాటింగ్‌కు వచ్చిన మెహరూబ్ హసన్ కేవలం 18 బంతుల్లోనే 6 సిక్సర్ల సాయంతో అజేయంగా 48 పరుగులు చేసి భారత బౌలర్లను చిత్తుచేశాడు. బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ల ధాటికి భారత బౌలర్లు చాలా ఖరీదైన ప్రదర్శన ఇచ్చారు. నమన్ ధీర్ 2 ఓవర్లలో 33 పరుగులు (ఎకానమీ 16.50), వైశాఖ్ విజయ్ కుమార్ 4 ఓవర్లలో 51 పరుగులు, రమన్‌దీప్ సింగ్ 2 ఓవర్లలో 29 పరుగులు సమర్పించుకున్నారు. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినప్పటికీ, అతను కూడా 9.75 ఎకానమీతో 4 ఓవర్లలో 39 పరుగులు ఇచ్చాడు. 6,6,6,6,6,6%ొ%సిక్సర్ల సునామీ.. 12 బంతుల్లో 50 రన్స్.. విధ్వంసం సృష్టించిన బ్యాటర్లు రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ %ూ% జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్‌మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్‌మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. కేవలం చివరి 12 బంతుల్లోనే 50 పరుగులు రాబట్టడంతో బంగ్లాదేశ్ %ూ% జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 194 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ అనూహ్య విధ్వంసానికి కారణం మెహరూబ్ హసన్ మెరుపు ఇన్నింగ్స్. సాధారణంగా టీ20 క్రికెట్‌లో 19వ ఓవర్ అత్యంత కీలకం. ఈ ఓవర్‌ను వేసిన భారత బౌలర్ నమన్ ధీర్ బంగ్లా బ్యాట్స్‌మెన్ మెహరూబ్ హసన్ చేతిలో దారుణంగా దెబ్బతిన్నాడు. ఈ ఓవర్‌ను మెహరూబ్ సిక్సర్‌తో ప్రారంభించాడు. ఆ తర్వాత మూడవ, నాల్గవ బంతుల్లో వరుసగా మరో రెండు సిక్సర్లు కొట్టాడు. ఐదో బంతిని ఫోర్ కొట్టిన మెహరూబ్, ఆఖరి బంతిని కూడా మళ్లీ సిక్సర్‌గా మలిచాడు. ఈ ఓవర్‌లో మొత్తం 28 పరుగులు వచ్చాయి. 19వ ఓవర్‌లో 28 పరుగులు వచ్చిన తర్వాత, చివరి ఓవర్‌లో కూడా బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ ఏమాత్రం తగ్గలేదు. చివరి ఓవర్ బౌలింగ్ చేసిన వైశాఖ్ విజయ్ కుమార్ కూడా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఈ ఓవర్‌లో మొత్తం 22 పరుగులు వచ్చాయి. యాసిర్ అలీ రెండు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టగా, చివరి బంతికి మెహరూబ్ హసన్ మళ్లీ సిక్సర్ కొట్టాడు. దీంతో 18 ఓవర్లలో 144 పరుగుల వద్ద ఉన్న బంగ్లాదేశ్ స్కోరు, చివరి రెండు ఓవర్లలో 50 పరుగులు రావడంతో 194 పరుగులకు చేరుకుంది. ఈ భారీ స్కోరు సాధించడంలో ఇద్దరు బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్లు ముఖ్యపాత్ర

## కోల్‌కతా పిచ్ చెత్త.. గౌహతి పిచ్ నా ఫేవరెట్.. కెప్టెన్ పంత్ ఇంకా ఏం చెప్పాడంటే?

భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో రెండవ మ్యాచ్ రేపటి నుంచి గౌహతిలో ప్రారంభం కానుంది. మొదటి టెస్ట్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగింది. ఆ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 30 పరుగుల తేడాతో గెలిచింది. ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో గౌహతి పిచ్ కూడా స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో రెండవ మ్యాచ్ రేపటి నుంచి గౌహతిలో ప్రారంభం కానుంది. మొదటి టెస్ట్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగింది. ఆ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 30 పరుగుల తేడాతో గెలిచింది. ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో గౌహతి పిచ్ కూడా స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంపై భారత కెప్టెన్ రిషభ్ పంత్ ఒక పెద్ద స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈసారి పిచ్ మెరుగ్గా ఉంటుందని తాను ఆశిస్తున్నానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రెండవ టెస్ట్ మ్యాచ్ ప్రారంభానికి ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో రిషభ్ పంత్ మాట్లాడారు. “ఈ మైదానం (గౌహతి) నాకు చాలా ఇష్టం అని ముందుగా చెప్పాలనుకుంటున్నాను. నా వన్డే అరంగేట్రం ఇక్కడే జరిగింది. అంతేకాదు టెస్ట్ టీమ్‌కు కెప్టెన్‌గా నా అరంగేట్రం కూడా ఈ మైదానంలోనే మొదలవుతోంది. అందుకే ఈ స్థలం నాకు, అలాగే గౌహతి మొత్తానికి చాలా ప్రత్యేకం. ఎందుకంటే ఇక్కడ తొలిసారి టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది” అని పంత్ భావోద్వేగంగా చెప్పారు. పిచ్ గురించి మాట్లాడుతూ.. పంత్ సానుకూలత వ్యక్తం చేశారు. “పిచ్ విషయానికి వస్తే ఈసారి పిచ్ మెరుగ్గా ఉంటుందని నేను అనుకుంటున్నాను. ముఖ్యంగా బ్యాటింగ్‌కు ఇది బాగా అనుకూలించే అవకాశం ఉంది. కొన్ని రోజుల తర్వాత పిచ్ టర్న్ అయ్యే అవకాశం ఉంది. కానీ నా ఉద్దేశంలో ఇది ఒక




మంచి టెస్ట్ మ్యాచ్‌గా ఉంటుంది” అని పంత్ నమ్మకంగా చెప్పారు. అంటే మొదటి రోజు నుంచే పిచ్ స్పిన్నర్లకు పట్టు ఇవ్వకుండా.. బ్యాట్స్‌మెన్‌లకు కూడా అవకాశం ఇస్తుందని పంత్ టీమ్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించినందుకు పంత్ ఈ సందర్భంగా బీసీసీఐకి మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ‘